www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 124 | ఆదివారం | 02, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## మామునూరు విమానాశ్రయం
# కేరళ కొచ్చి తరహాలో ఉండాలి

◆ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చ్ 1, (వార్త వేదిక సూర్య):
వరంగల్ మామునూరు విమానాశ్రయం కేరళ కొచ్చి విమానాశ్రయం తరహాలో ఉండాలని, ప్రతి నిత్యం రాకపోకలతో విమానాశ్రయంలో కార్యకలాపాలు జరిగేలా డిజైన్ రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వరంగల్ నగరానికి విమానా శ్రయం ఎక అసెట్‌గా ప్రతిష్టాత్మకంగా నిర్మాణం ఉండాలని చెప్పారు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన పనులన్నీ వేగంగా జరగాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి

మిగతా 2లో..

# 12నుంచి బడ్జెట్ సమావేశాలు?

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- 15న అసెంబ్లీలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సిఎం భట్టి
- 7,8 తేదీల్లో ప్రత్యేక సమావేశాలు



హైదరాబాద్, మార్చి 1, (వార్త వేదిక సూర్య):
రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈనెల 12వ తేదీ నుంచినిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించి నట్లు అధికారవర్గాల సమాచారం. తొలిరోజు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ మరుసటి రోజు గవర్నర్ ప్ర సంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం ఉండనున్నది. 14వ తేదీ హెూలి పండుగ సెలవుదినం కావడంతో సమావేశం 15వ తేదీన ప్రారంభం కానున్నాయి. అదే రోజున ప్రభుత్వం ఉభయ సభల్లో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు ఈవర్గాల సమాచారం. ఈ నెల 15న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సభలో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఈ సమావేశాలు నెలాఖరు వరకు కొనసాగిన అనంతరం సభ బడ్జెట్‌కు ఆమోదం తెలుపనున్నది. ఈ సమావేశాల్లో మున్సిపల్, వ్యవసాయ శాఖకు సంబందించి తెలంగాణ సీడ్ బిల్‌తో పాటు మరికొన్ని బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఈనెల 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించడంతో పాటు బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణలో ఉప కులాలకు రిజర్వేషన్లు అంశాలపై శాసనసభలో తీర్మానం చేయనున్నది. ఇందుకు గానూ ఈ నెల 7, 8తేదీల్లో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను నిర్వహించనున్నది. సభ ఆమోదించిన తీర్మాణాలను కేంద్రం ప్రభుత్వ ఆమోదానికి పంపించనున్నారు. 10వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఉభయసభల్లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసేందుకు ప్రధాని వద్దకు అఖిలపక్ష నేతలను తీసుకువెళ్ళనుట్టు సీఎం ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. తదనంతరం ఈనెల 12న తిరిగి వార్షిక బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.



## ఎస్సీ వర్గీకరణ
# అమరవీరుల త్యాగ ఫలితమే

- మందకృష్ణ ఎస్సీ వర్గీకరణ ను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం ?
- కృష్ణ మాదిగ ఉద్యమానికి వెన్ను దన్నుగా ఉన్న నన్ను అవమానించారు
- మూడుసార్లు పోటీ చేసిన గాని డిపాజిట్ రాలేదు
- అసలైన మాదిగలు నీ వెంబడి లేరు
- జస్టిస్ షమీమ్ అక్తర్ శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరణ పూర్తి చేశారు
- మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు

హైదరాబాద్, మార్చి 1, (వార్త వేదిక సూర్య):
మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సంద ర్భంగా మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, పిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్యతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ ...ఎస్సీ వర్గీకరణ కు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలియ జేశారు. జస్టిస్ షమీమ్ అక్తర్ శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరణ పూర్తి చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ ఒక్క కులానికి నష్టం జరగడం లేదన్నారు. మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ ను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసంమని ఆయన ప్రశ్నించారు.

గత 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, ఎస్సీ వర్గీకరణ అమరవీరుల త్యాగ ఫలితమేనని...ఈ ఘనత అమరవీరులకే దక్కుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మందకృష్ణ మాదిగ పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నారని మోత్కుపల్లి ఆరోపించారు. వర్గీకరణ జరిగిన తర్వాత మందకృష్ణ మాదిగ వారం రోజులు అడ్రస్ లేకుండా పోయాడన్నారు. ఒక అన్నగా పలుమార్లు ఫోన్ చేసిన స్పందించడం లేదన్నారు. 30 ఏళ్లుగా కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి వెన్ను దన్నుగా ఉన్న తనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు..మాదిగ అమరవీరులను మందకృష్ణ మాదిగ పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికే మాదిగ జాతి చాలా నష్టపోయిం దన్నారు . మాదిగ జాతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సాధ్యం కాదన్నారు. కేవలం నువ్వు బొమ్మ మాత్రమే.. మూడుసార్లు పోటీ చేసిన గాని డిపాజిట్ రాలేదన్నారు. అసలైన మాదిగలు నీ వెంబడి లేరని మాజీ మంత్రి మోత్కుపల్లి మందకృష్ణ మాదిగ పై ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికైనా

మిగతా 2లో..

- కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర అంతా బ్యాగులు మోయడమే
- కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు
- ఒక్క ఏడాదిలోనే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు?
- తెలంగాణను దోచుకుని రాహుల్ గాంధీ అకౌంట్ లో డబ్బులు వేస్తున్నారు.
- కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ నిలుస్తుంది.. గెలుస్తుంది
- చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో సహా పలువరు సర్పంచ్ లు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



# బ్యాగులు మోయవద్దని కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్

హైదరాబాద్, మార్చి 1, (వార్త వేదిక సూర్య):
బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నా దని ఆరోపించారు. మంచిమైక్‌లో

మిగతా 2లో..



## ఇకపై ఆధార్ ప్రామాణీకరణ
# మరింత సులభం

- కొత్త వెబ్ సైట్ ప్రారంభించిన కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 1, (వార్త వేదిక సూర్య):
ఆధార్ ప్రామాణీకరణ అభ్యర్థనల ఆమోద ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధార్ గుడ్ గవర్నెన్స్ పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థల ద్వారా ఆధార్ ప్రామాణీకరణ అభ్యర్థన కోసం ఆమోద ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పోర్టల్ పని చేస్తుంది.

ఆధార్ (ఆర్థిక, ఇతర సబ్సిడీలు, ప్రయోజనాలు, సేవల లక్ష్య డెలివరీ) చట్టం, 2016 ప్రకారం ఈ పోర్టల్ వినియోగదారులకు చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. ఆరోగ్య సంరక్షణ విషయంలో వేగవంతమైన రోగి ధ్రువీకరణ, అలాగే విద్యా రంగంలో పరీక్షలు, ప్రవేశాల కోసం సజావుగా విద్యార్థి ప్రామాణీకరణ పొందవచ్చు.

అలాగే, ఈ-కామర్స్ & అగ్రిగేటర్లు సురక్షిత లావాదేవీల కోసం సరళీకృత ఈ-కేవైసీ క్రెడిట్ రేటింగ్ & ఆర్థిక సేవలు, రుణాలు, ఆర్థిక ఉత్పత్తుల కోసం సమర్థవంతమైన గుర్తింపు ధ్రువీకరణ పొందవచ్చు. అలాగే, కార్యాలయ నిర్వహణ అంటే సిబ్బంది హాజరు, హెచ్ఆర్ ధ్రువీకరణ ఆధార్ గుడ్ గవర్నెన్స్ ఉపయోగ పడుతుంది. ఆధార్ ప్రామాణీకరణ సేవల కోసం దరఖాస్తు చేసుకునే సంస్థలకు కొత్త ఆన్‌లైన్

మిగతా 2లో..

# మార్చి 8న పరేడ్ మైదానంలో లక్ష మంది మహిళలతో సభ

- మంత్రి సీతక్క


హైదరాబాద్, మార్చి 1, (వార్త వేదిక సూర్య):
మహిళా దినోత్సవం రోజున సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో సుమారు లక్ష మంది మహిళలతో సభను నిర్వహిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. మహిళా దినోత్సవం రోజున పలు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పాలసీని విడుదల చేస్తారని వెల్లడించారు.



వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళల కుటుంబాలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను అందిస్తారని, పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేసే అవకాశముందని తెలిపారు. నారాయణపేట జిల్లాలో పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహిస్తున్నారని, మిగతా 31 జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు రంగ సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని ఆమె తెలిపారు. మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారని మంత్రి సీతక్క తెలిపారు.

# రంజాన్ కోసం పరీక్ష టైం టేబుల్ మారుస్తారా?

◆ టెన్త్ పిల్లలకు ఎందుకీ లంచ్ "పరీక్ష"?
◆ ఒక వర్గం కోసం మరో వర్గం వారిని ఇబ్బందికి గురిచేయడమేంది?
◆ ఇదేనా కాంగ్రెస్ మార్క్ సమానత్వం?
◆ తక్షణమే టెన్త్ పరీక్షల టైం టేబుల్ మార్చండి
◆ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, మార్చి 1, (వార్త వేదిక సూర్య):
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుండి 3.15 గంటలకు నిర్వ హించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదు. ఆ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులుసహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయం. ఈ సమయంలో పరీక్షలు నిర్వహించి విద్యా ర్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు.

రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయి. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు కరెక్ట్? ఒక వర్గం వారిని మెప్పించేందుకు యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా?

తబ్లిగీ జమాతే వంటి విదేశాల్లో నిషేధిత సంస్థ మన రాష్ట్రంలో సభలు నిర్వహించుకుంటే ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారు. రంజాన్‌కు డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. రంజాన్^ం బహుమతులు అందిస్తారు. మక్కా వెళ్లేందుకు ఉచిత వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. కానీ అయ్యప్ప, భవానీ, హనుమాన్ భక్తులకు మాత్రం ఎలాంటి మినహాయింపులూ ఇవ్వడం లేదు. హిందూ పండుగలకు ప్రత్యేక నిధులూ కేటాయించరు. పైగా నిబంధనల పేరుతో అనేక అడ్డంకులు స్రుష్టిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్రుష్టిలో ఇదేనా సమానత్వమంటే? హిందువులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకనా? కాంగ్రెస్ తీరు తీవ్ర అభ్యంతరకరం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి. విద్యార్థు లకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్‌ను మార్చాలని కోరుతున్నాం.

మిగతా 2లో..

# సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోవాలి

## కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో, మార్చి 01(వార్త వేదిక సూర్య): సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకుని ,కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు సూచించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు.డిస్కోర్స్ అంటే ఏంటి?అని ప్రశ్నించారు.ఇది గ్రామర్ లో ఒక భాగమని, డిస్కషన్ అనే పదం ద్వారా డిస్కోర్స్ అనేది వచ్చిందని, అంశాలపై చర్చను డిస్కోర్స్ అంటారని తెలిపారు. విద్యార్థినులు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు పుస్తకాలను ,వార్తా పత్రికలను బాగా చదవాలని ,ప్రత్యేకించి సంపాదకీయాలను చదవాలని ఆమె సూచించారు



.అలాగే రోమిల్లా థాపర్, ఇందిరాగాంధీ వంటి మంచి ఉన్నతమైన వ్యక్తులు, ఆశయాలు కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. బాగా చదవడం ద్వారా తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ,కుటుంబానికి చేయూతగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆమె జర్నలిజం, క్రోమోజోమ్స్ , తదితర అంశాల పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.

అనంతరం కళాశాల వంటగదిని, డైనింగ్, పరిసరాలను పరిశీలించి వంటగది ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అపరిశుభ్రత కారణంగా ఏ ఒక్క విద్యార్థిని ఆసుపత్రి పాలు కాకుండా చూడాలని,బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ వాడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కాగా హాస్టల్ కు గ్యాస్ స్టవ్ లు కావాలని ప్రిన్సిపాల్ కోరగా అందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారు.

# గ్రామపంచాయతీ భవనాన్ని రెండు నెలల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

### ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 1. (వార్త వేదిక సూర్య):
మాడుగులపల్లి మండల కేంద్రంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని 2 నెలల్లో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆమె మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని ,కేజీబీవీని తనిఖీ చేశారు. అంతేకాక ప్రతిపాదిత తహసిల్దార్, ఎంపీడీవో, కార్యాలయాలతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు.

ముందుగా జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను తనిఖీ చేసిన అనంతరం 2 నెలల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదే శించారు .అలాగే కస్తూర్బా గాంధీ బాలిక



విద్యాలయాన్నీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాడుగులపల్లి సమీపంలోని 257 సర్వే నంబర్లో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన 3 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణాలకు గాను 2 రోజుల్లో



మ్యాపులతో సహా వివరాలు సమర్పించాలని ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాకూబ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మాడుగులపల్లి తహసిల్దార్ సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# తిప్పర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 1.(వార్త వేదిక సూర్య):
నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

తనిఖీ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరికి షోకాజ్ నోటీసు జారీచేయాలని అధికారులను ఆదేశించడమే కాకుండా, నల్గొండ చేరుకున్న వెంటనే రాజేశ్వర్ కి షో కాజ్ నోటిస్ జారీ చేస్తూ సమగ్ర శిక్ష ప్రకారం స్పెషల్ ఆఫీసర్ పాఠశాలలో ఉదయం 8 గంటల 45 నిమిషాల నుండి రాత్రి 7:30 వరకు పాఠశాలలో ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ పాఠశాలలలో ఉండకుండా, పాఠశాల సమయానికి ముందే వెళ్లిపోవడం పట్ల ఆమె విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నదని పేర్కొంటూ ఇందుకుగాను రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కేజీబీవీ తనిఖి సందర్భంగా జిల్లా కలెక్టర్ కిచెన్, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి శుభ్రతను, విద్యార్థులకు అందించే భోజనానికి



సంబంధించిన సరుకులు, కూరగాయలు అన్నింటిని పరిశీలించారు.

అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్య



మవుతుందని అన్నారు. విద్యార్థినిలతో పలు ప్రశ్నలు వేసి జాబులను రాబట్టారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఉన్నారు.

# బ్యాగులు మోయవద్దని కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే, ఎవరూ మైక్‌లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్‌ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్‌ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు కేటీఆర్.

చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో పాటు సుమారు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, తెలంగాణలో రేవంత్ రెడ్డిని తిట్టని వ్యక్తి లేరన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో విధ్వంసం, అరాచకాలతో కుప్పకూలిం దన్నారు కేటీఆర్. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరం" అన్నారు కేటీఆర్.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మాట్లాడుతూ, "కేసీఆర్ హయాంలో 90% పనులు పూర్తయ్యాయి. కేవలం 10% పనులు చేస్తే చేవెళ్లకు నీళ్లు వస్తాయి. కానీ రేవంత్ రెడ్డి అలా చేయడం లేదు. కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అసూయతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మూసి సుందరీకరణ కోసం రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసి కమిషన్లు దండుకొని, కాంగ్రెస్ అధిష్ఠానానికి పంపి తన పదవి కాపాడుకోవాలని చూస్తున్నారు" అని విమర్శించారు."కేసీఆర్ నాయకత్వంలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' అన్న తెలంగాణ ఉద్యమ నినాదం సాకారమైంది. ఇంటింటికి మంచినీళ్లు, పొలాలకు సాగునీరు తెచ్చాము. కాళేశ్వరం తో పాటు మిగతా సాగునీటి పథకాలతో వరి ఉత్పత్తిలో దేశంలో నంబర్ వన్‌గా తెలంగాణ నిలిచింది. పదేళ్లలో తలసరి ఆదాయంలో భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిపాము. రైతుబంధు, రుణమాఫీ ద్వారా లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసాము. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 24 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు సృష్టించాము" అని కేటీఆర్ గుర్తు చేశారు.

కానీ రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు పాతాళంలోకి, నిధులు ఢిల్లీకి వెళ్తున్నాయి. రైతులకు రుణమాఫీ లేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. ఒక్క సంవత్సరంలో రూ.1,50,000 కోట్ల అప్పు చేసి, ఒక్క కొత్త పథకం కూడా ప్రారంభించలేదు. 450 మంది రైతులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు" అని కేటీఆర్ ఆరోపించారు.

రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.



# మాదిగ అమరవీరుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి

**మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధన.**

**మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పేటలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ(జే) ఆధ్వర్యంలో అన్నదానం.**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 01(వార్త వేదిక సూర్య):
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కృషితో పాటు అమర వీరుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మాదిగలు ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, యాతాకుల రాజయ్యమాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు, నాయకులు బొజ్జ సైదులు మాదిగలు అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ(జే) ఆధ్వర్యంలో వద్ద పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ(జే) మాట్లాడుతూ మాదిగల 30 సంవత్సరాల కల ఎస్సి వర్గీకరణ సాధనలో ఎంతో మంది మాదిగ లు అమరులయ్యారని, వారి జ్ఞాపకార్థం నేడు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వర్గీకరణ సాధనలో ఆమరులైన మాదిగ అమరవీరులను సంవత్సరంలో ఒక్కసారి కాకుండా ప్రతిరోజు స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి మాదిగపై ఉందన్నారు. జాతి కోసం అమరులైన మాదిగ అమరవీరుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడి కృష్ణ మాదిగ, ములుగురి రాజు మాదిగ, చెరుకుపల్లి సతీష్ మాదిగ, బొజ్జ వెంకన్న మాదిగ తదితరులు ఉన్నారు.

# నల్లగొండ డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరాపై సమీక్ష

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 1.(వార్త వేదిక సూర్య):
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు నల్గొండ డివిజన్ పరిధిలోని తాగునీటి సరఫరా పై శనివారం నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. రానున్న వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రజలు తాగునీటికి




ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారిగా గ్రామాలలో తాగునీటి పరిస్థితిని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓల తో సమీక్షించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా గ్రామాల వారీగా తాగునీటి ఓనరులు, బోర్లు వాటి మరమ్మతులకు సంబంధించిన అంచనాలను ఆయన సేకరించారు.

ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఈ ఈ నరసింహ తదితరులు ఉన్నారు.

# నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభం

**- మహ్మద్‌సలీం...**



నాంపల్లి మార్చి 01,న్యూస్(వార్త వేదిక సూర్యా): రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో చేపట్టే ఉపవాస దీక్షలు నేటి నుండి ప్రారంభం అవుతున్నట్టు , శనివారం సాయంత్రం చందమామ కనిపించడం జరిగింది అని, నేటి నుండి ఉపవాస దీక్షలు ప్రారంభం అవుతాయి అని నాంపల్లి మండల బి ఆర్ ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహ్మద్ సలీం అన్నారు .

# మామునూరు విమానాశ్రయం కేరళ కొచ్చి తరహాలో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతస్థాయి సమా వేశంలో సమీక్షించారు. విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ, పెండింగ్ అంశాల వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైన తొందరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి డిజైనింగ్‌కు పంపించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతి నెల తనకు ప్రగతి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన ముఖ్యమంత్రికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇకపై ఆధార్ ప్రామాణీకరణ మరింత సులభం

(మొదటి పేజీ తరువాయి)

ప్లాట్‌ఫారమ్ దశల వారీ మార్గదర్శిగా పని చేస్తుంది.

### పోర్టల్‌లో నమోదు ఇలా..

- ముందుగా అధికారిక పోర్టల్‌ను సందర్శించి, అందులో ఒక సంస్థగా నమోదు చేసుకోవాలి.
- ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ కంపెనీలు, సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చు.
- అనంతరం దరఖాస్తును సమర్పించి, ఆధార్ ప్రామాణీకరణ ఎందుకు అవసరమో వివరాలను అందించాలి.
- సిస్టమ్ నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను ప్రాసెస్ చేస్తుంది.
- అనంతరం ప్రామాణీకరణ సేవలను ఏకీకృతం చేసి సంస్థలు వారి యాప్‌లు, సిస్టమ్ లలో ఆధార్ ప్రామాణీకరణను ఏకీకృతం చేయవచ్చు.

ఈ పోర్టల్ లాంచ్‌పై ఎంఈఐటీవై కార్యదర్శి ఎస్. కృష్ణన్ మాట్లాడుతూ,ఈ ప్లాట్‌ఫామ్‌తో వేగవంతమైన సుపరిపాలన అందుతుందన్నారు.అలాగే, యూఐడీఏఐ సీఈఓ భువనేష్ కుమార్ మాట్లాడుతూ.. ఆధార్ గుడ్ గవర్నెన్స్ పోర్టల్ ప్రామాణీకరణ అభ్యర్థనల సమర్పణ, ఆమోదాన్ని సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. ఈ పోర్టల్ త్వరలో అందరికీ అందుబాటులోకి వస్తుంది. అలాగే ఇది ప్రైవేట్ సంస్థలు ఆధార్ ప్రామాణీకరణను కస్టమర్-ఫేసింగ్ యాప్‌లలో ఏకీకృతం చేయడానికి అనుమతిస్తుందని వివరించారు..

# ఎస్సీ వర్గీకరణ అమరవీరుల త్యాగ ఫలితమే

(మొదటి పేజీ తరువాయి)

మందకృష్ణ మాదిగ తన వైఖరిని మార్చుకోవాలని హితువు పలికారు. మాదిగ, మాదిగ ఉపకులాలు ప్రభుత్వం చేస్తున్న వర్గీకరణకు పూర్తిగా అండగా ఉండాలని మోత్కుపల్లి కోరారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహపై మందకృష్ణ మాదిగ చేస్తున్న వ్యక్తిగతంగా విమర్శలపై మాజీ మంత్రి మోత్కుపల్లి తిప్పి కొట్టారు. మాదిగలకు రెండు మంత్రి పదవుల అంశంపై మందకృష్ణ మాట్లా డడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయమన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు మాదిగ, మాదిగ అనుబంధ కులాలలో పెరుగు తాయన్నారు.

ఇప్పటికైనా మందకృష్ణ మాదిగ నోరు మూసుకుంటే మంచిదన్నారు. మాదిగలు ఎవరు మంద కృష్ణ మాదిగ మాటలను నమ్మాల్సిన అవసరం లేదన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకునేందుకు త్వరలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి మాదిగ, మాదిగ అమరవీరుల కుటుంబాలకు నిధులు అందజేస్తామన్నారు. అమర వీరుల కుటుంబాలకు మాదిగ మేధావులు, ఉద్యోగులు, సాయం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య మాట్లాడుతూ.. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, మాదిగ అమరవీరుల త్యాగాల వల్ల ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. మాదిగ అమర వీరుల కుటుంబాలకు ఐక్యవేదిక తరపున అండగా ఉంటామన్నారు. అమరవీరుల కుటుంబాలను మందకృష్ణ మాదిగ ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ కు మందకృష్ణ మాదిగ సహకరించాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ వల్ల మాదిగ, మాదిగ అనుబంధ కులాలలో విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో ప్రొఫెసర్ మల్లేశం, ముంజగల విజయ్ కుమార్ మాదిగ, ఇటుక రాజు మాదిగ, కనకరాజు మాదిగ, మేరీ మాదిగ , చింత స్వామి మాదిగ లు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

## కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో

# మహిళా సాధికారితపై జాతీయ సదస్సు

**మొయినాబాద్,మార్చి 01(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని చిలుకూరు ఎవరిని పరిధిలో గల కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ స్కెన్సెస్ రీసెర్చ్ యొక్క దక్షిణ ప్రాంత కేంద్రము హ్యెదరాబాద్ వారి సహకారంతో గ్రామీణ మహిళల సాధికారత విధానాలు వ్యూహాలు మరియు ఫలితాలపై జాతీయ సదస్సు ఫిబ్రవరి 28వ తేదీ మరియు ఒకటవ తేదీ మార్చి 2025 న ఘనంగా జరిగింది. రెండు సదస్సులో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారతను పెంచడంపై వివిధ విధానాలు వ్యూహాలు మరియు ప్రగతి కార్యక్రమాలను ప్రత్యేకంగా విశ్లేషించారు. ఈ సదస్సులో 60కి పైగా ప్రముఖ నిపుణులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొని వారి యొక్క అభిప్రాయాలను పంచుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ . బి . సుధాకర్ రెడ్డి , డైరెక్టర్ ,, ఐ సి ఎస్ ఎస్ ఆర్ . ఎస్ ఆర్ సి. ఉస్మానియా యూనివర్సిటీ మాట్లాడుతూ రాష్ట్రాలలో సామాజిక శాస్త్రాల పరిశోధనలు ప్రోత్సహించడానికి మరియు అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా ఐసిఎస్ఎస్ఆర్ పనిచేస్తుంది ఈ కేంద్రం సాంకేతిక సామాజిక ఆర్థిక రంగాలలో పరిశోధన పెంచడం విద్య శిక్షణ సాలభ్యాలు అందించడం మరియు సామాజిక సంక్షేమానికి సంబంధించిన విధానాలను బలపరచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంది.





అలాగే సామాజిక అభివృద్ధి మహిళా సాధికారత పేదరిక నివారణ ఆరోగ్యం విద్య మరియు ఇతర సామాజిక అంశాలపై పరిశోధనలు అవగాహనలు మరియు సదస్సులు పాలన మార్గదర్శకాలు అందిస్తుంది అన్నారు.మరో ముఖ్య అతిథి డా. సింధు, డైరెక్టర్, యూనివర్సిటీ కాలేజీ అఫ్ మేనేజెమెంట్ స్టడీస్, జె యన్ టి యు , మాట్లాడుతూ గ్రామీణ మహిళా సాధికారత సాధించాలంటే ప్రభుత్వాలతో పాటుగా విద్యా సంస్థలు కూడా పరిశోధనలు చేయాలని వినూత్న కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వారికి అండగా ఉండాలని అన్నారు.ప్రొఫెసర్. జాకబ్ కళ్లె, సూపరింటెండెంట్, ఐ సి ఎస్ ఎస్ ఆర్ . ఎస్ ఆర్ సి.
ఓయూ మాట్లాడుతూ ఐ సి ఎస్ ఎస్ ఆర్ గ్రామీణ సమస్యల పట్ల చక్కటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం కోసం విద్యాసంస్థలకు ఏ విధంగా తోడ్పాటు అందిస్తుందో వివరించారు.ప్రొఫెసర్ ఏ . సూర్యనారాయణ, విశ్రాంత డీన్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేక ప్రసంగం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల స్వయం ఉపాధికి తీసుకోవలసిన మార్గదర్శకాలను, అలాగే మహిళా శక్తి గొప్పదనాన్ని వివరించారు.రెండవ రోజు సదస్సులో పాల్గొన్న అతిథులు ఆర్కిటెక్ట్ మేధ నవీవదేకర్, డా. సుగంధ, ఆచార్యులు ప్రతిభా తక్కెదపల్లి, మార్షియల్ అర్ట్స్ స్పెషలిస్ట్ యాన్ని విజయ, డైరెక్టర్ వీ-హబ్ మహిళా సాధికారత కోసం చేయవలసిన కార్యక్రమాలను వివరించారు.వారితో పాటుగా కళాశాల ప్రధానాచార్యులు సాయిసత్యనారాయణ రెడ్డి, డీన్ అకడెమిక్స్ డా. నర్సయ్య, డీన్ పరిశోధనలు విభాగం డా . జయహరి, విద్యార్థి విభాగం డీన్ డా. ఉదయ శ్రీ కాకర్ల, ఎం బి ఎ విభాగాధిపతి సి చందన, సదస్సు కన్వీనర్లు డా. సుచీ శ్వేత, డా. కె. సారిక, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు .

# సోలీ టైర్ గ్లోబల్ స్కూల్‌లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

**- ఆలోచింపజేసిన విద్యార్థుల ఎగ్జిబిట్లు**

**గండిపేట్,మార్చి 01(వార్త వేదిక సూర్య):** తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని సోలి టైర్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిల్ వసంత్ అన్నారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ కాటేదాన్ బ్రాంచ్ సోలీ టైర్ గ్లోబల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన పలువురిని కట్టిపడేసింది. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయి. పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల సందడిగా మారింది. శనివారం సోలిటర్ గ్లోబల్ హై స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రిన్సిపల్ అనిల్ వసంత్ ప్రారంభించారు. విద్యార్థులు స్వహస్తాలతో చేసిన ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు.పరిశోధనలకు సంబంధించిన వివరాలను విద్యార్థులు, గైడ్ టీచర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదునుపెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తున్నమని అన్నారు.చిన్న పిల్లలు అయినా గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పేలా ఎగ్జిబిట్లను రూపొందించి ప్రదర్శనలలో పాల్గొన్నారని ప్రశంసించారు.సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నా రు.





ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అముక్త రెడ్డి, ఉపాధ్యాయులు అనిత, సరిత తివారి, నస్రీన్, సునిత, అర్జున్, లక్ష్మి, రామక్రిష్ణ, మల్లేష్, విశాల్, నాజ్, రిజ్వి, స్వప్న, అంకిత, మాధవి, లలిత, రమాదేవి, శ్రవాణి , శ్రవంతి, సుజాత, పావని, రీటా వ్యాస్, పూజ, టీనా, అనిత, సువర్ణ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడాన్ని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది : లింగంగౌడ్

**సికింద్రాబాద్,మార్చి 01(వార్త వేదిక సూర్య):** బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను,కులగణన సర్వేలో జరిగినటువంటి లోపాలను ఎత్తి చూపినందుకు బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, బడుగు బలహీన వర్గాల పార్టీ అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ అగ్రకులాలకు ఒక న్యాయం బీసీ,ఎస్సీ,ఎస్టీలకు ఒక న్యాయం ఏవిధంగా చూస్తుంది అని ఈ సందర్భంగా అన్నారు. అగ్రకులానికి చెందినటువంటి ఎందరో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడి తిట్టిన వారేనని గాంధీభవన్ తగలబెట్టిన సందర్భాలు కూడా



అగ్రకులాల నాయకులు చేశారని,వారికి ఎన్నడూ నోటీసులు ఇచ్చింది గానీ సస్పెండ్ చేయడం గాని జరగలేదని కేవలం బలహీన వర్గాలకు చెందిన వారినే టార్గెట్ చేయడం ఎంత వరకు సమంజసం.బీసీల గురించి మాట్లాడినందుకే తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీపై అగ్రహం వ్యక్తం చేశారు.

వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ బీసీల అగ్రహానికి గురిగాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చిలుకూరు బాలాజీ దేవాలయంలో విద్యార్థుల సంగీత కచేరీ

**మొయినాబాద్, మార్చి 01(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయంలో శుక్రవారం సాయంత్రం 3 గంటలనుంచి 7 గంటల వరకు చిలుకూరు దేవాలయ సన్నిధిలో ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి సమక్షంలో కుందన సంగీత నిలయ విద్యార్థినీ విద్యార్థులందరూ సంగీత కచేరీని కడురమ్యంగా స్వామివారి ముందు గానం చేశారు ఈ సందర్భంగా కుందన సంగీత నిలయ వ్యవస్థాపకులు సతీష్ సాలూరి మాట్లాడుతూ అనేక సందర్భాలలో ఎన్నో సంగీత కచేరీలు నిర్వహించిన అనుభవం ఉన్నా, ఈ దివ్య పుణ్య దైవ సన్నిధానాన వారి శిష్య బృందంతో గానాన్ని మహాభాగ్యంగా అభివర్ణించారు. అదేవిధంగా ఈ సంగీత కార్యక్రమాన్ని ఎక్కడెక్కడి నుంచి వచ్చిన భక్తులందరూ సంగీత గానం విని ఎంతగానో సంతోషంగా ఉందని పరవశులైనారు.ఈ సంగీత కచేరీలు ఆలయ ప్రధానార్చకులు శ్ రంగరాజన్ గారితో పాటు, స్వామి వారి ప్రియ శిష్యుడు పవన్ కుమార్ , పండితులు తదితరులు పాల్గొన్నారు.



## బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు

**పటాన్చెరు,మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** సంగారెడ్డ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి హుండీలను శనివారం ఉత్సవాల ముఖ్య అధికారిని అన్నపూర్ణ,ఆలయ ఈవో



శశిధర్ గుప్తా,దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో లెక్కింపు చేపట్టారు. ఉత్సవాల హుండీ నుండి 6,18,694 ఆదాయం , సేవ టికెట్ల 20,50,000 ద్వారా టెండర్ల ద్వారా20,82,116 ఆదాయం, మొత్తం లెక్కించగా 47,99,283 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 10,10,982 రూపాయల ఆదాయం అదనంగా వచ్చిందని తెలిపారు. ఈ ఉత్సవాలకు సహకరించిన వివిధ శాఖల అధికారులకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు చంద్రశేఖర్,లక్మికాంతరావు,మల్లేష్,మహిపాల్ రెడ్డి, దీపక్ గౌడ్,మహేష్ కుమార్,ఎల్లయ్య, శ్రీనివాస్, నిర్మల,



అరుణదేవి, ప్రహ్లాద్,ప్రధాన అర్చకులు, బిరాంగూడ శివాలయ సేవాసమితి ఆనంద్, రామకోటే శ్వేర్ రావు, చలపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిని మర్యాద పూర్వకంగా కలిసిన జ్ఞాన సుందర్

**మోత్కూరు, మార్చి 01(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను పీ.సి..సి. అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు వస్తునందున్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపతం కోసం కృషి చేయాలని సూచించినట్లు జ్ఞాన సుందర్ శనివారం నాడు మోత్కూరులో విలేకరులకు తెలిపారు.








## విద్యార్థులందరూ మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలి

**సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్**

**సికింద్రాబాద్, మార్చి 01(వార్త వేదిక సూర్య):** విద్యార్థులందరూ మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం అమీర్పెట్ గౌతమ్ మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన కన్వర్జెన్స్ సైన్స్ ఎక్స్పో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ... విద్యార్దులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ఉండాలని పేర్కొన్నారు. ఆమె వెంట స్థానిక ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రాయపర్తి, మార్చి 01(వార్త వేదిక సూర్య):** రాయపర్తి మండలం,మైలారం గ్రామంలో వున్న ఎస్సారెస్పీ కాలువ కూరుక పోయి,స్థానిక రైతులు ఇబ్బంది పడుతూ ఉండడంతో,నీటి సమస్యను పరిష్కరించడానికి ఈరోజు పూడిక తీయు పనులను టెంకాయ కొట్టి ప్రారంభించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు



రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎంమ్మెల్యే యశశ్విని రేడ్డి గారితోనే సాధ్యం అని,రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పిత వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మండల నాయకులు భూపాల్ రెడ్డి రత్నాకర్ రెడ్డి దూరిశెట్టి రాజు,బుచ్చిరెడ్డి,మైబు రెడ్డి,యాకుబ్ రెడ్డి,గణేష్ మురళి శ్రీశైలం,మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

**సికింద్రాబాద్, మార్చి 01(వార్త వేదిక సూర్య):** సోమాజిగూడ డివిజన్ బిఎస్ మక్త హరిగేట్ లోని నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ కాంట్రాక్టర్ సఫా భాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరిత, టోఫెల్, విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, ఎన్.గణేష్ స్థానిక నేతలు ఉన్నారు.



## పూర్ణోదయ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ ప్రారంభించినశ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్

**ఎల్‌బి నగర్, మార్చి 01(వార్త వేదిక సూర్య):**
శనివారం ఉదయం బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ యస్ కె డి నగర్ కాలనీలోని పూర్ణోదయ స్కూల్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ (లెర్నింగ్ ఫెస్టివల్ - 2025) ను బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీమతి



లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఈ లెర్నింగ్ ఫెస్టివల్ సందర్భంగా వారు చేసిన ప్రాజెక్ట్ వర్క్ నమూనాలను, జాతీయ అంతర్జాతీయ పరిజ్ఞానంతో వారు తయారు చేసిన పరికరాలను తిలకించారు . విద్యార్థి విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, శాస్త్రవేత్తలుగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎదగాలని కోరారు. ఈ సందర్భంలో పూర్ణోదయ స్కూల్ డైరెక్టర్ శ్రీ ఆదిత్య, టీచర్స్ పాల్గొన్నారు.

# వర్గీకరణ విజయం మాదిగ అమరులకు అంకితం

**ఆత్మకూర్ (యం), మార్చి 01(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం మార్చ్ 1 వ తేదిని ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అశువులు బాసిన మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవంగా పాటిస్తూ మాదిగ అమరులకు నివాళి అర్పించడం జరుగుతుంది. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (యం) మండల కేంద్రం లో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో మాదిగ అమరుల చిత్రపటాలకు నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ

మాదిగ అమరవీరుల, త్యాగాలను, మాదిగ జాతి మరువదు అని గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అని తీర్పునిచ్చిన వెంటనే ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఢిల్లీలోనే 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు, ఆ విజయాన్ని అంకితం ఇస్తున్నామని సుప్రీంకోర్టు సాక్షిగా ప్రకటించారు అని మాదిగ అమరవీరుల ఆశయాలు సాధించడం అంటే వర్గీకరణ విజయాన్ని మాదిజాతికి, భవిష్యత్ తరాలకు, అందించడమే నిజమైన నివాళులు అని తెలంగాణ రాష్ట్రంలో అమలుకు తెలంగాణ ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ముందుకు సాగడం హర్షనీయమని ఎస్సీ వర్గీకరణ



ఏబిసిడిలుగా అమలు చేయాలని సంపూర్ణంగా శాస్త్రీయంగా ఎస్సీల్లో 58 కులాలకు సమాన న్యాయంగా అమలు చేయాలి అని అన్నారు. 'వీరులకు మరణం లేదు

జగతి ఉన్నంత కాలం స'జీవంగా జీవించే ఉంటరు.' అని అమరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదని పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు అని అమరులు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ సారధ్యంలో మాదిగ అమరుల యాదిలో.. ఆశయాల దారిలో శ్రమిస్తాం.. భవిష్యత్తు తరాలకు అమరుల త్యాగాలను చరిత్రగా అందిస్తాం..! అని వర్గీకరణ పోరాటం లో అశువులు బాసిన తెలబండ్ల రవి మాదిగ సిర్రా నాగేశ్వరరావు మాదిగ, మీరా సాహెబ్ మాదిగ, గింజారపు ప్రభాకర్ మాదిగ, పొన్నాల సురేందర్ మాదిగ, నడిమిండ్ల దామోదర్ మాదిగ, ములుగు మహేష్ మాదిగ, దర్శనాల భారతి మాదిగ

పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ, యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు వారందరికీ నివాళు లు ఆర్పిస్తున్నాం. వారు చేసిన త్యాగాలను యాది చేస్తూ ఘనంగా స్మరిస్తున్నాం.. 30 ఏండ్లు, ఒక తరం ఈ ఉద్యమంలో భాగమై 'మందకృష్ణన్న' పిలుపు మేరకు శ్రమించారు వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జ్ మందుల లింగ స్వామి మాదిగ, మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,

వేముల నర్సింహ్మా మాదిగ, బీసి సంఘం నాయకులు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, వెనుక బడిన వర్గాల సిద్ధాంత నాయకుడు బ్రహ్మ చారి,గాయకులు గంధమల్ల శివ శంకర్ మాదిగ,ఎలగందుల విజయ్ పద్మశాలి ,శిగ మల్లేష్ గౌడ్, గజ్జెల్లి పవన్ మాదిగ, జి గణేష్ మాదిగ, ముత్తయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.






## వైభవంగా బసవ లింగేశ్వర స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 01(వార్త వేదిక సూర్య):** మండలంలోని దంతూరు గ్రామంలో బసవ లింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఆలయంలో ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో ధరింపజేసి వేద మంత్ర చరణాలతో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం కన్నుల పండువ గ నిర్వహించారు. కళ్యాణ కార్యక్రమనికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు .కళ్యాణాన్ని తిలకిచ్చేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు . ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మన్నే వెంకట్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి , జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి , మాజీ సర్పంచ్ దో టి కుమార్ , మాజీ ఉప సర్పంచ్ బోదాసు శ్రీను, నాయకులు మాకోలు శీను ,సిద్ధగోని లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ తనిఖీతో సమస్యల పరిష్కారం

- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- పనులు పూర్తి చేసి రిపోర్ట్ చేసిన అధికారులు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 01(వార్త వేదిక సూర్య):** జిల్లాలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 16,20 వార్డుల పర్య టనలో ఫిబ్రవరి 28 శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయగా పలు సమస్యలు ప్రజలు కలెక్టర్ దృష్టికి రాగానే సాయంత్రంలోగా పనులను పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించడం తో వెంటనే పనులు ప్రారంభించి, పూర్తి చేశారు. వార్డులలో పెండింగ్ పనులను పరిష్కరించి సాయంత్రం వరకు పూర్తి చేసిన పనుల ఫోటోలు కలెక్టర్ రిపోర్ట్ చేశారు. 16 వార్డులో 10 ఇండ్లకు గాను పూర్తిగా నీరు రావడం లేదని వార్డు ప్రజలు చెప్పగానే వెంటనే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం వల్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పూర్తిగా నిలిచిపోయయని ప్రజలు కలెక్టర్ గారికి చెప్పిన వెంటనే మున్సిపల్ కమిషనర్ తో తెలిపి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు వెంటనే నిన్న మధ్యాహ్నం వరకు పూర్తి చేయమని ఆదేశించారు. డ్రైనేజీ పనులు పూర్తి చేసి కమిషనర్ ఫోటోలు పంపించారు. కాలనీలలో డ్రైనేజీ మరియు శానిటేషన్ పనులను స్పెషల్ డ్రైవ్ కింద సిబ్బంది అందర్నీ పెట్టి నిన్న సాయంత్రం వరకు శానిటేషన్ పనులు పూర్తి చేయమని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వెంటనే మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సిబ్బందిని అందర్నీ 16 మరియు 20వ వార్డులలో



శానిటేషన్ మరియు డ్రైనేజ్ పనులను పూర్తి చేయించారు. 20వ వార్డులో వెంకటేష్ అనే ఇంటికి వెళ్ళినప్పుడు వారు కలెక్టర్ మా ఇంటి ముందు స్ట్రీట్ లైట్స్ రావడంలేదని చెప్పగానే వెంటనే మున్సిపల్ కమిషనర్ మరియు డిఈ తో మాట్లాడి సాయంత్రం వరకు స్ట్రీట్ లైట్స్ అన్ని వెలగాలని చెప్పగానే కమిషనర్ స్ట్రీట్ లైట్స్



వేయించి ఫొటోస్ తో రిపోర్ట్ చేశారు.

16వ వార్డులో ఎలక్ట్రికల్ పోల్ లేదని ప్రజలు కలెక్టర్ కి విన్నవించగానే వెంటనే ఎలక్ట్రికల్ ఏఈ తో మాట్లాడి సాయంత్రం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. వెంటనే ఎఈ సిబ్బందితో కలిసి సాయంత్రం వరకు ఎలక్ట్రికల్ పోల్ ఏర్పాటు చేసి కలెక్టర్ కి రిపోర్ట్ చేశారు. ఓపెన్ స్పేస్ ప్లాట్ లలో చెత్త విపరీతంగా మరియు రాళ్లు ఉన్నాయని వార్డు ప్రజలు కలెక్టర్ చెప్పిన వెంటనే మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించడం తో డోజర్ పెట్టి క్లీన్ చేసి ఫోటో పెట్టాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో వెంటనే మున్సిపల్ కమిషనర్ డోజర్ పెట్టి చెత్త పదార్థాలను రాళ్లను తొలగించి ఎవరైనా ఖాళీ ప్రదేశాలలో చెత్త పదార్థాలు వేసినచో 500 రూపాయల జరిమానా విధించబడునని ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ఉన్న ఫోటోలను కలెక్టర్ కి పంపించారు.

## స్వపరిపాలనలో అలరించిన క్రిష్ణవేణి విద్యార్థులు

**రామన్నపేట,మార్చి 01(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలో విద్యార్థులు వివిధ పాత్రలలో అలరించారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ వేషధారణలలో తమ పాత్రలకు తగ్గట్టుగా ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించి, తరగతి గదిలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా వి. వెంకటరమణ, ఆడిషనల్ కలెక్టర్ గా జె.చరణ్ కుమార్, డిఈఓ గా హేమశ్రీ, తహశీల్దార్ గా బి. మహావీర్, ఎంఈఓ గా పి.శ్రీజ, కరెస్పాండెంట్ గా వి.వర్షిత, ప్రిన్సిపాల్ గా కె.ఉషశ్రీ తమ పాత్రలు పోషించారు.



అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి అభినందించి బహుమతులు అందజేసారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరుల దినోత్సవం

**రామన్నపేట,మార్చి 01(వార్త వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ లక్ష్యాసాధనలో అసువులు బాసిన మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా శనివారం రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యదితిగా నకిరకల్ నియోజకవర్గం ఇంచార్జి మేడి శంకర్ పాల్గొని అమరవీరుల ఆశయాసాధనకు పనిచేస్తు మన వాటా మనకు దక్కే అంతవరకు పోరాటం చేస్తా మని తెలియ చేశారు.

మంత్రి వర్గ విస్తరణలో మాదిగ ఎమ్మెల్యేలకు ఇద్దరికి మంత్రులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, మండల ఇంచార్జ్ నల్ల స్వామి, కందాల దేవేందర్, సీనియర్ నాయ కులు వంగాల మారన్న, నోముల శంకర్ మేడి స్వామి మేడి ఆంజనేయులు, కక్కిరేణి రవి, నోముల కృష్ణ, మాదిగ కళాకారుల




జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి రవి జానపల లక్ష్మణ్, గాదె ప్రభాకర్ , వివిధ గ్రామ అధ్యక్షులు బూడిద కిరణ్, కొండగడప నవీన్, చిప్పలపల్లి అంజయ్య, సింగపంగా నర్సింహా లు ,నోముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**మోత్కూరు, మార్చి 01(వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సి.ఎం. అమృత వర్షిణి డిప్యూటీ సి.ఎం. సోను, విద్యాశాఖ మంత్రి రోషన్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అక్షయ శ్రీ, కలెక్టర్ అర్చన, ఎంపీ లక్ష్మీప్రియ ఎమ్మెల్యే సౌమ్య,డి. ఇ. ఓ.రోహిత్, ఎం. ఈ.ఓ అన్వేష్, ప్రధానోపాధ్యాయులుగా సాయి



పూజితశ్రీ విద్యార్థినీ, విద్యార్థులు ముఖ్యమంత్రి,, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే గా వివిధశాఖ అధికారుల వారి వారి చక్కటి పాత్రలను పోషించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎం.ఈ.ఓ) తీపిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా బాల్యం నుంచే ఉన్నతస్థాయి ఎదగాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య, దేవినేని అరవిందరాయుడు, మొల్కపురి వెంకటేశ్వర్లు, , మేకల శశికుమార్. మర్రి జయశ్రీ, ఇండ్ల రాం ప్రసాద్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ అమెరికా డైరెక్టర్ అతికమ్ గిరిగౌడ్ సేవలు అభినందనీయం

**ఆత్మకూర్ (యమ్),మార్చి 01(వార్త వేదిక సూర్య):** చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఆట్టి వృత్తిలో పనిచేస్తున్న గీతా కార్మికులు నిత్యం దినదిన గండంగా ప్రమాదం అంచున తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని వారు తమ కుటుంబాలకు భరోసా ఇవ్వడం కోసం పోస్ట్ ఆఫీస్ లో యాక్సిడెంటలు బీమా పథకాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలోని గీత కార్మికులు అందరూ నమోదు చేసుకొని ఉపయోగించుకోవాలని దానివల్ల కొంత భద్రత కుటుంబాలకు ఉంటుందని ఆత్మకూరు మండల కేంద్రంలో 150 మంది గీత కార్మికులకు పోస్ట్ ఆఫీస్ లో యాక్సిడెంటలు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించిన కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ.డైరెక్టర్ డాక్టర్ అతికము గిరి గౌడ్ సేవలు అభినందనీయమని లికల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములుగౌడ్ లి అన్నారు.

తేదీ 01.03.2025 శనివారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో ఇటీవల గ్రామంలో గీత వృత్తి చేస్తున్న 150 మంది గీత కార్మికులకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా మరియు కల్లు గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథగౌడ్ . సహకారంతో యాక్సిడెంటల్ గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని చేర్పించడం జరిగింది.

ఈరోజు సంఘం కార్యాలయంలో గీత కార్మికులందరికీ పాలసీ బాండ్లను కే.జీ.కే.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములుగౌడ్ . కాన సంస్థ డైరెక్టర్ అతికం గిరిగౌడ్ . ప్రతినిధి నాతి గణేష్. కేజీ కేసు మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. అది సందర్భంగా గీత కార్మికుల కోరిక మేరకు కాన



డైరెక్టర్ డాక్టర్ అతికం గిరి గౌడ్,కల్లు గీత కుటుంబాలలోని నిరు పేద మహిళలు కుట్టు మిషన్ శిక్షణ పొందడం కోసం కావాల్సిన కుట్టుమిషన్ల కొనుగోలు కోసం లక్ష రూపాయలు విరాళంగా తన తండ్రి డాక్టర్ అతికం పాండరిగౌడ్ స్మారకార్థం చెక్కు ను సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ కి అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం తరపున దాత అతికం గిరి గౌడ్ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు అందరూ కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో అధిక మొత్తంలో నిధులు కేటాయించి వారికి సబ్సిడీ రుణాలను అందించాలని వృత్తి రక్షణ చర్యలను చేపట్టాలని. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాలకు



నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు తక్షణమే అందించాలని కోరారు.

ఇట్టి కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశంగౌడ్,. లోడి శంకర్ గౌడ్ సంఘం మాజీ అధ్యక్షులు పొన్నగని జహంగీర్ గౌడ్,గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజుగౌడ్ కార్యదర్శి బొడిగ వెంకన్నగౌడ్ పరకాల నర్సయ్య గౌడ్,నాతి బాలరాజు లోడీ శ్రీనివాసు గౌడ్ బత్తిని నరసయ్య.రంగా స్వామీ గౌడ్,.పంజాల కృష్ణమూర్తిగౌడ్ బూడిద నాగరాజుగౌడ్ . పోతాగాని మల్లేశం గౌడ్, బూడిది శేఖర్ గౌడ్,,పెద్ద సంఖ్యలో గీత కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 01-03-2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 22,46,327/-**

**శ్రీ స్వామి వారికి 1150 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 57,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 61,600/- |
| కైంకర్యములు | - | Nill |
| సుప్రభాతం. | - | 5,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,51,200/- |
| వ్రతాలు | - | 1,60,000/- |
| వాహన పూజలు | - | 6,100//- |
| VIP దర్శనం | - | 180,000/- |
| ప్రచారశాఖ | - | 18,450/- |
| పాతగుట్ట | - | 42,150/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,82,000/- |
| యాదఋషి నిలయం | - | 60,972/- |
| సువర్ణ పుష్పార్చన | - | 45,200/- |
| శివాలయం | - | 6,000/- |
| శాశ్వత పూజలు. | - | 40,000/- |
| పుష్కరణి | - | 1200/- |
| ప్రసాదవిక్రయం | - | 10,89,530/- |
| లాకర్స్ | - | 280/- |
| అన్నదానం | - | 14,155/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | 24,191/- |






# మధుయాష్కి గౌడ్ అనుమతి లేని నియామకం చెల్లదు

## ప్రచార కమిటీ సభ్యులుగా మల్లేష్ యాదవ్ నియామకం చెల్లదు

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ వ్యక్తి గత సహయకుడి సహయంతో మధుయాష్కి గౌడ్ లేటర్ ప్యాడ్ తీసుకొని తెలంగాణా రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులుగా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన సిరబోయిన మల్లేష్ యాదవ్ ప్రింట్ తీసుకొని మధుయాష్కి నియమించినట్లు తప్పుడు ప్రచారం చేయడాన్ని తప్పుపడుతూ ఎంపిక చెల్లదని ఉత్తర్వులు జారీ



చేశారని మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ తెలిపారు.

ఆయన శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాలను,పార్టీ క్రమశిక్షణ చర్యలను అతిక్రమించి ఎవరు ప్రవర్తించిన తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంత మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు,మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, బొట్ల కవిత తదితరులు పాల్గొన్నారు






## రామన్నపేట ఆసుపత్రి సూపర్డెంట్‌గా డా.చిన్న నాయక్ అదనపు బాధ్యతలు స్వీకరణ

**రామన్నపేట,మార్చి 01(వార్త వేదిక సూర్య):** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా డాక్టర్ ఎం. చిన్న నాయక్ శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఈశ్వర్ అదనపు చదువుల నిమిత్తం గాంధీ మెడికల్ కళాశాల కు వెళ్లగా యాదాద్రి భువనగిరి జిల్లా డిసిహెచ్ఎస్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ చిన్ను నాయక్ అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు సిబ్బంది డాక్టర్ చిన్ను నాయక్‌కు స్వాగతం పలికి డాక్టర్ ఈశ్వర్ కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చిన్ను నాయక్ మాట్లాడుతూ... వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బి వీరన్న, శ్రీనివాస్, విజయలక్ష్మి, మాధవాచారి సిబ్బంది పాల్గొన్నారు.

## చౌళ్ల రామరంలో స్వపరిపాలన దినోత్సవం

**మోత్కూరు, మార్చి 01(వార్త వేదిక సూర్య):** అడ్డగూడూరు మండలం చౌళ్ల రామరం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు, అధికారులుగా, ఉపాధ్యాయులుగా, వారి వారి పాత్రను పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థులు



ఉపాధ్యాయులైన ఒకరోజు పాటలు బోధించి అందరిని ఆకర్షించారు. కలెక్టర్ గా ఇ.మనీష్, డి ఈ ఓ గా టి .సాయికుమార్, ఎంఈఓగా ఎల్ ఉమా, ప్రధానోపాధ్యాయురాలుగా ఎన్ .హర్షిత. ఏ ఎపిసిగా ఎం స్పందన విధులను నిర్వర్తించారు. వీరిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. పద్మ, ఉపాధ్యాయులు జి ఆంజనేయులు,, కె.రాములు జి యాదగిరిరెడ్డి,పి శంకర్ ఏ స్వప్న ఐ . జోత్స్న , తిలక్ లు అభినందించారు.

## అమరువీరుల ఆశయాలను సాధించాలి

### - శ్రీనివాస్ మాదిగ

**మోత్కూరు, మార్చి 01(వార్త వేదిక సూర్య):** ఎస్.సి.వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఆసువులు బాసిన మాదిగ జాతి బిడ్డలు భారతమ్మ ,సురేందర్ ,మహేష్, నాగేశ్వరరావు ,దామోదర్, ప్రబాకర్ గార్ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ




కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంఛార్జి బందెల శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం నాడు మండల కేంద్రంలో మాదిగ అమరుల దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద అమరుల చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాదిగ మండల నాయకులు మోత్కూరు రమేష్ లు...మాట్లాడుతూ 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటంలో భాగంగా అమరుల త్యాగాల ఫలితమే నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వర్గీకరణకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. వర్గీకరణ పోరులో అమరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి భాస్కర్ ,బండ రాములు ,లింగమంతులు తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడక రోడ్డు పనులు - పాదచారులకు త్రీవగాయాలు

**మోత్కూరు, మార్చి 01(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రోడ్డు పనులు నత్త నడక రోడ్డు పనులు సాగుతున్నాయని తద్వారా రోడ్డు గుంతల మాయం కావడంతో తరచుగా ప్రమాదాలకు చోటు చేసుకుంటుంయని స్థానికులు లింగంపల్లి రఘువర్ధన్ రావు, కొత్తకొండ భాస్కర్ వెంకట చారి, ప్రవీణ్ అన్నారు.శనివారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో పోలీస్ స్టేషన్





సమీపంలో రోడ్డు గుంతలు మాయం కావడంతో ఎల్లారెడ్డి అనే పాదచారులు శనివారం నాడు గుంతలో పడి త్రీవంగా గాయపడ్డారని తెలిపారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ ముందు ఐమాక్స్ లైన్లకు విద్యుత్ వైర్లు దగ్గర ఉండటం వల్ల కోతులు తగిలినప్పుడు, గలిదుమారానికి వైర్లు అంటుకొని మంటలు లేచి త్రీవ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పలుమార్లు ఏ. ఇ.డి.ఈ.పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు పనులతో పాటు, విద్యుత్ వైర్లను సరి చేయాలని కోరారు.



## భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లయిములు పూర్తి చేయాలి

### - జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు

**రామన్నపేట,మార్చి 01(వార్త వేదిక సూర్య):** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని, భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ లో క్లయిములన్నీ పూర్తి చేసి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు అన్నారు. శనివారం స్థానిక సీఐటీయు మండల కార్యాలయంలో జరిగిన రామన్నపేట పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని సంఘం డైరీ, క్యాలెండరు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా లేబర్ కార్యాలయాల్లో ప్రభుత్వం నుండి రావాల్సిన క్లయిములు పెండింగ్‌లోనే ఉన్నాయాన్నారు. రోజుల తరబడి కార్మికులు కార్యాలయాల చుట్టూ తిరిగి చెప్పులు అరుగుతున్నాయాన్నారు.

వెంటనే క్లైములన్నింటినీ పూర్తి చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించి కార్డుతో సంబంధం లేకుండా అనారోగ్యంతో మరణించినా ఆరు లక్షల భీమా అందించాలని డిమాండ్ చేశారు. రాసాల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దురక నర్సింహ, గోల్లూరి నాగరాజు, గోరిగే మల్లేశం, తరిగొప్పుల వెంకటరెడ్డి, నాగేశ్వర్ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి

**మోత్కూరు, మార్చి 01(వార్త వేదిక సూర్య):** చింతచెట్టు ఎక్కి చింతపండు తెలువుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారడంతో చెట్టుపై నుండి పడి ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మోటకొండూరు మండలం వర్టూరు గ్రామపంచాయతీ పరిధిలోని శాఖంపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల వెంకటేష్ మూడురోజుల క్రిందట తన కూతురు మొల్కపురి మమత ఇంటికి వచ్చాడు. వ్యవసాయ పనుల్లో కూతురు అల్లుడికి సహాయం చేయడానికి వచ్చి శనివారం నాడు ఇంటిముందు ఉన్న చింతచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి ఏర్పుల వెంకటేష్ (55) అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య ఒక కుమారుడు, కుమార్తె కాగా కుమారుడు వివాహం కాలేదు. కూతరు మమత ఇంటికి వచ్చి మృత్యువాత పడటంతో బంధువులు, గ్రామస్థులు పెద్దపెట్టున రోధించారు. 6నెలల క్రితమే కూతురు మామ మొల్కపురి ఉప్పలయ్య మృతి చెందగా ఇంటికి వచ్చిన తండ్రి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు త్రీవ విషాదంలో మునిగి



పోయారు. సంఘటన స్థలాన్ని పోలీసులు చేరుకొని పంచ నామా నిర్వహించారు.మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై మృతుడు భార్య మంగమ్మ ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ .డి.నాగరాజు తెలిపారు.

## గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

### లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు సంగు జానయ్య

**చండూరు,మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో 15 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ నెల నుండి మరొక పది మందిని పెంచి మొత్తం 30 మందికి నిత్యావసర సరుకులను అందించారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ అఫ్ చండూరు సేవా అధ్యక్షులు లయన్ సంగు జానయ్య హాజరై, వారు మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో, సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని తెలిపారు. మానవత్వానికి చేసే సేవ చాలా గొప్పదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫౌండేషన్ల సేవలు విస్తృతం కావాలని ఆకాంక్షించారు. 15 నెలలుగా ప్రతినెల 1వ తేదీన ఇంత మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు




అందించడం అనేది అమోఘమైన విషయమని కొనియాడారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్ ఏను వెంకట్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఋషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

### - స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి

**చౌటుప్పల్, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** జిల్లాలోని స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడమే తమ ముందున్న లక్ష్యమని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి, అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు ఇంజమూరి రాఘవాచారి సమక్షంలో శనివారం జిల్లా కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ వసతి గృహంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి గోపి, కోశాధికారి కటకం రమేష్ చారి తోపాటు నూతన కార్యవర్గము ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో అక్రమ రికవరీల పేరిట పోలీస్ వేధింపుల సమస్యను స్వర్ణకారులు తీవ్రంగా ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. కోర్టు పరిధిలో మడిగల సమస్య కూడా అతి త్వరలో పరిష్కారం కానందున్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజమూరి రాఘవాచారి మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష పదవితో మరింత బాధ్యతలు పెరిగాయని పేర్కొంటూ సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి ఐక్యంగా ఉండేలా కృషి చేయాలన్నారు. స్వర్ణకారులందరూ ఐక్యంగా ఉంటేనే ప్రజా ప్రతినిధులు సైతం ఆయా సంఘాలకు గౌరవాన్ని ఇస్తారని అన్నారు . సంఘాన్ని చైతన్యపరిచి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సంఘ సభ్యులందరూ ఐక్యతగా ఉండాలని, ఐక్యతగా ఉంటేనే సమస్యలు వాటి అంతట అవే పరిష్కారం అవుతాయని అన్నారు. పోలీసులకు అవకాశం ఇవ్వకుండా, దుకాణాల్లో సీసీ కెమెరాల్లో ఏర్పాటు చేసుకొని తగు జాగ్రత్తలు వహిస్తూ వ్యాపారాన్ని నిర్వహించుకోవాలని సూచించారు.

అయినప్పటికీ కావాలని పోలీసు అధికారులు వేధిస్తే



మాత్రం రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, తిప్పర్తి మాజీ జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ జూకురి రమేష్, స్వర్ణకార సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణాచారి, సంఘ రాష్ట్ర నాయకులు కన్నెకంటి సత్యం ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, సంఘ రాష్ట్ర నాయకులు కొల్లూరు సత్యనారాయణ చారి,కూరెళ్ళ మదనాచారి, గొట్టుముక్కల చంద్రశేఖర్ , రాగి పని విష్ణుమూర్తి, సొల్లేటి కృష్ణకుమార్, కాంచనపల్లి చంద్రశేఖర్,మోర భీష్మాచారి, సిరిగద్దె విఠలాచారి, తదితరులు ఉన్నారు.






## దాతృత్వం చాటుకున్న ఆకాష్ రెడ్డి

**చౌటుప్పల్, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం గ్రామ 8వ వార్డుకు చెందిన పర్వతం అనిల్ అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి శనివారం మృతుని ఇంటికి వెళ్లి అతని తల్లిదండ్రులు యాదయ్య ఇందిరమ్మలకు ధైర్యం చెప్పి తన వంతు సహాయంగా రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంటలకు ఎకరాకు 50వేలు నష్టపరిహారం చెల్లించాలి

### ఎండిన వరి పంట పొలాలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

**చౌటుప్పల్, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** వర్షాలు లేక, భూగర్భ జలాలు తగ్గిపోయి పాటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేలు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలంలోని మందోళ్ళగూడెం గ్రామపంచాయతీ సింగరాయ చెరువు గ్రామంలోని పలువురు రైతులు వేసిన వరి పంటలు మీరు లేక ఎండిపోవడంతో శనివారం రైతు సంఘం నాయకులు ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ పరిసర ప్రాంత రైతాంగం



సరైన సాగునీటి వనరులు లేక బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోవడంతో వందల ఎకరాలలో వేసిన వరి పంట పొలాలు నీరు లేక ఎండిపోవడం జరుగుతుందన్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతులు పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నక్క పోయి ఇబ్బందులకు గురవుతున్నారని, పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కృష్ణారెడ్డి కోరారు. ఆయన వెంట నాయకులు కొండే శ్రీశైలం, సప్పిడి రాఘవరెడ్డి, రఘునాథం రెడ్డి, కళ్లెం చంద్రారెడ్డి, ఇట్టబోయిన శేఖర్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**చౌటుప్పల్, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 31 ఏళ్ల క్రితం తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ శనివారం శ్రీ ఆంధోళ్ మైసమ్మ దేవాలయం వద్ద పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. 1992-93




విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు 31 ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. వాట్సప్ వేదికగా గత నెల రోజుల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు, విద్యాబోధన చేసిన గురువులను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సునీత, హైమవతి, కళమ్మ, సుజాతా, మాధవి, ప్రభావతి, అరుణ, బాగ్యమ్మ, నర్సిరెడ్డి, రవిందర్ రెడ్డి, నాగేష్, యాదయ్య, జంగారెడ్డి, యాదగిరి, కృష్ణ, శ్రీనివాస్, జనార్ధన్, శంకర్, జంగయ్య, గణేష్, గోపాల్‌చారి పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులు

**చౌటుప్పల్, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన మాదిగ అమరవీరులకు చౌటుప్పల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని అమరుల చక్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను



ఆదుకున్నట్టుగానే ప్రభుత్వం మాదిగ అమరవీరుల కుటుంబాలను కూడా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ రామచంద్రం, బోయ లింగస్వామి, ఊదరి వెంకటేష్ మహాజన్, బొడ్డు శ్రావణ్ కుమార్, గ్యార కిష్టయ్య, ఆరుట్ల లింగస్వామి, ఊదరి నరసింహ, బొడ్డు గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

**నల్లగొండ టౌన్, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):**
రేగట్ట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని, విద్యార్థులు ఆయా పాత్రలతో పలువురిని ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రి గా పులకారం శివమణి, జిల్లా కలెక్టర్



గా సిద్ధమ్మ హేమ , ఎండీఓ గా సరాల ప్రణతి, మండల ఎంఈఓ గా కారింగు ప్రవళిక, జిల్లా డి ఈ ఒ గా చింతకింది సాయితేజ, పాఠశాల హెచ్ ఎం గా గోలనుకొండ హర్షిత్ మొదలైన వారు చక్కగా వారి పాత్రను పోషించారు.పాఠశాల ఉపాధ్యాయులు గా డి.నవీన్, జి.దినేష్, యం.వర్షిత్, పి.రేవంత్ , జి.కోమలి, ఎల్.ధనలక్ష్మి , యం.భవాని, పి.దిలీప్, సి హెచ్.నిహారిక,యం. డి అక్రమ్ , కె.శ్రీరామ్, ఎ.గణేష్ తదితర విద్యార్థి విద్యార్థులు పాల్గొనడం జరిగింది
ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. డి జాన్ ఖాన్, ఎ.కృష్ణవేణి మేడమ్, యం.లిల్లి మేరీ మేడం, టి.పద్మ మరియు శివన్ గౌడ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, పట్టభద్రుడు నియోజకవర్గం ఎన్నికల్లో అత్యధిక శాతం ఓటింగ్ వినియోగించుకున్నందుకు కృతజ్ఞతలు.

## సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్.

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 1. (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో అత్యధిక శాతం ఓటింగ్ నమోదు కావడం పట్ల ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నల్గొండ లోని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.



ప్రస్తుతం జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రులు నియోజక వర్గాల్లో ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగి నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మా యొక్క విజ్ఞప్తిని మన్నించి ఎక్కువ ఓటింగ్ శాతం నమోదు అయ్యేలా ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గారిని కోరిన వెంటనే అనుమతి ఇచ్చినందుకు సహాయ సహకారాలు అందించిన రిటర్నింగ్ ఆఫీసర్లకు, పోలీసు శాఖాదిపతులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ సెక్రటరీ జనరల్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.పి ధర్మరాజు గారికి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# రఘు కుటుంబాన్ని పరామర్శించిన, ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు దాసు

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 1.(వార్త వేదిక సూర్య):**
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల మృతి చెందడంతో శనివారం మాదిగ జర్నలిస్టు పూర్వం జాతీయ అధ్యక్షులు దాస్ రఘు నివాసానికి చేరుకొని రఘు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల జాతీయ అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల తరఫున ముందుండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు





చేపట్టాడని అలాగే మాదిగ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలందించారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పడిశాల రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు.
రఘు కుటుంబాన్ని పరామర్శించేందుకు మంద క్రిష్ణ మాదిగ కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు నాయకులందరూ రఘు కుటుంబానికి అండగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంక వెంకట్ రత్నం, పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు బొంగారాల మట్టయ్య, తోటపల్లి నాగరాజు, రవీందర్ , నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్,సత్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

## గుండగోని జయశంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు టీయూడబ్ల్యూజే హెచ్ -143



**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28. (వార్త వేదిక సూర్య):**
జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల జారీలో కోతలు విధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే రోడ్డు ఎక్కి అయినా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు టి యు డబ్ల్యూ జే హెచ్ -143 యూనియన్ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని శంకర్ గౌడ్ అన్నారు.
మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశం టీయూడబ్ల్యూజే హెచ్ -143 ఆధ్వర్యంలో గట్టుప్పల్ లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.
టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకం, అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన వెల్లడించారు.
తెలంగాణలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చుకొని కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుం బాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించడంతోపాటు, వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ అండగా నిలిచిన చరిత్ర టీయూ డబ్ల్యూజే హెచ్ -143కి దక్కుతుందని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు.
జర్నలిస్టుల యూనియన్‌ను పటిష్టవంతం చేయడానికి మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు.
మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి, మరి గూడెం, గట్టుప్పల్, మునుగోడు, మండల కమిటీలను నూతన కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే కమిటీలలో చోటు కల్పించాలని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు.
జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశానికి ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవార్ భాస్కర్ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం మాట్లాడుతూ జర్నలిస్టులకు పైసా ఆదాయం లేకున్నా ఈర్ష స్వభావంతో కలిసికట్టుగా ఉండడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొడ్డుపల్లి సతీష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి సతీష్, కోడి రాములు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎం గాలయ్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

## - రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 1 .(వార్త వేదిక సూర్య):**
భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని AITUC భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ ఏడవ మహాసభలో అయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన




వ్యక్తం చేశారు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ మహాసభ లో %ూ×ుఖజ% జిల్లా ఉపాధ్యక్షులు కె ఎస్ రెడ్డి,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వి లెనిన్, భవనిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండె రవి కార్యదర్శి రేవెల్లి యాదయ్య కోశాధికారి. జి నరసింహ నాయకులు గండోజీ యాదయ్య జి నరేందర్,మునుకుంట్ల లింగయ్య, నారశెట్టి రాములు,పోతేపాక వెంకన్న, గాలి మల్లేష్,కొప్పోలు హరికృష్ణ, కట్ట లవకుశ,బొడ్డిపల్లి యాదయ్య, ఏం చిరంజీవి,జోగి గోవింద్, జిల్లపల్ల నాగార్జున,పి శ్రీనివాస్, లక్ష్మినారాయణ కే అంజయ్య ,గోపు నర్సిరెడ్డి పాండు లింగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ జాన్ వెస్లీ

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 01(వార్త వేదిక సూర్య):**
సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని పెట్టుబడిదారి విధానానికి విసిగిపోయి ప్రపంచ ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్గొండ లోని కోటిరెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అధ్యక్షత వహించగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడు దారి విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.
ఇటీవల అమెరికాలో నూతనంగా ఏర్పడిన ట్రంప్ ప్రభుత్వం భారతీయులను దేశం నుంచి గెంటి వేస్తుంటే భారత ప్రధాని నరేంద్ర మోడీ వారితో సన్నిహిత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంటున్నామని మరొక చెప్పుండడం ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు ఇటీవల కాలంలో శ్రీలంకలో పెట్టుబడుదారి దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి కమ్యూనిస్టుల పాలనను కోరుకున్నారని అందులో భాగంగానే శ్రీలంక అధ్యక్షునిగా కమ్యూనిస్టు నాయకుడు దేశ అధ్యక్షుడు అయ్యారని గుర్తు చేశారు.
అందుకే భారతదేశంలో కూడా రాబోయే కాలంలో దేశాన్ని పరిపాలిస్తున్న పెట్టుబడుదారి విధానానికి కొమ్ముకాసే నాయకుపై ప్రజలు విసిగిపోయి కమ్యూనిస్టుల పాలన కోరుకోవడం జరుగుతుందని తెలిపారు సమాజంలో దోపిడీ దౌర్జన్యాలకు పీడనలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకై సాంఘిక





అణిచివేతకు గురయ్యే ప్రజల తరపున కమ్యూనిస్టులు పోరాడుతున్నారని సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం సోషలిజమే మార్గమని కమ్యూనిస్టులు చేసే ప్రజాపోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు
త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా సిపిఐఎం అన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీలుగా పోటీ చేయాలనీ ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాడే సిపిఐఎం అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.
సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై కరపత్రాలు ముద్రించి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆందోళనలను నిర్వహిస్తామని ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.
సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, సయ్యద్ హాషం, చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిలో మృతి చెందిన గీత కార్మికుడు దంతూరి శంకర్ గౌడ్ కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ ఆర్థిక సాయం అందజేత

**నల్లగొండ జిల్లా బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం తొండ్లయి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు దంతూరి శంకర్ ఇటీవల తాటి చెట్టు ఎక్కి కల్లు తీయుచుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై పాముకాటుకి గురై అక్కడికక్కడే పడి మృతి చెందడం జరిగింది. వారి మృతి విషయాన్ని కుటుంబ పరిస్థితిని గ్రామ ఉపాధ్యక్షులు పల్లె స్వామి, మృతుడి మేనమామ డెంకెల కృష్ణమూర్తి వెంటనే వెలిమినేడు వాస్తవ్యులు కానా సంస్థ ప్రతినిధి నాతి కాటమయ్యకి వివరించడం, విషయాన్న కాన యూఎస్ఏకి తెలియజేయడం, వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం తక్షణ అందించడం జరిగింది.
అట్టి ఆర్థిక సహాయాన్ని శనివారం మృతుని భార్య దంతూరి మౌనిక కి కానా ప్రతినిది నాతి కాటమయ్య , కే జి కె ఎస్ నల్గొండ అధ్యక్షులు కొండా వెంకన్న, గ్రామ గౌడ అధ్యక్షులు ముద్దం




స్వామి, ఉపాధ్యక్షులు పల్లె స్వామి, పల్లె చంద్రమౌళి, రేగులగడ్డ సత్య నారాయణ (రిటైర్డ్ టీచర్) , డెంకెల కృష్ణమూర్తి అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గీత కార్మికులు చంద్రయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. KGKS జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న మాట్లాడుతూ, ఈ పరిస్థితులలో ఆర్థికంగా వెనుకబడిన గీత కార్మికుడు దంతూరి శంకర్ కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారు విషయం తెలుపగానే స్పందించి ఆర్థిక సాయం అందించినందుకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు జిల్లా సహా కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల గోపాల్ తరపున కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారి సేవలు కల్లు గీత కార్మికుల కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.






# కాంగ్రెస్ పాలనలో మొదలైన కరెంటు కష్టాలు..

### ఎలా పాలా లేని విద్యుత్ సరఫరా..

**నాంపల్లి, మార్చి 01(వార్త వేదిక సూర్య):** పదేండ్ల కెసిఆర్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు లేవని ఇరామ్ లేకుండా 24 గంటలు కరెంటు వచ్చేదని. ఈ కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో, తెలియడం లేదని. రాత్రనక పగలనక వేళా పాల లేని కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని. ఈ మార్చి మాసంలో నే ఇలా ఉంటే ముందు ముందు ఏప్రిల్, మే, మాసాలలో కరెంటు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వము స్పందించి గతంలో లాగా కేసీఆర్ పాలనలో అందించిన విధంగా నిరంతరం కరెంటును అందించి ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్ గారు, సింగిల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య, మండలం యువ నాయకులు బుడిగపాక గోవర్ధన్, గౌరు కిరణ్, గంజి సంజీవ, ఏదుల్ల యాదగిరి పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### ఉపాధ్యాయులు అయినా విద్యార్థులతో అధ్యాపకులు...

**నాంపల్లి మార్చి 1 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అధ్యాపకులుగా మారి తమతోటి



స్నేహితులకు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా వి శ్రీజ, ముఖ్యమంత్రి గా అభిలాష్, యం ఎల్ ఎ గా పూల పవన్, ఛీఫ్ సెక్రటరీ గా వి. దీక్షిత, కలెక్టర్ లు గా గిరిజ, అఖిల , డాక్టర్లు గా స్పందన,రాణి,అనుష, నిఖిత,డి.ఇ.ఓ గా మానస, సి.ఇ.ఓ గా అనుష, ఆర్డీవో గా వినీల, ఎమ్మార్వో గా నిఖిత, ఎంపీడీవో గా సోనీ, ఎంఈఓ గా చైతన్య, ఎస్సై గా సాయిక్రిష్ణ ఉపాధ్యాయిని ఈ ఉపాధ్యాయులు గా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనీ విధులను నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన మహ్మదాపురం గ్రామస్తులు...

**నాంపల్లి మార్చి 1 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామంలో శ్రీ పెనివాలద్రిస్థిత స్వామి 100 వ బ్రహ్మోత్సవాలు ఈనెల14 నుండి 22 వరకు ఘనంగా నిర్వహిస్తున్నందున ఈ బ్రహ్మోత్రాలకు పాల్గొనాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని గ్రామస్తులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయనకు తెలిపారు అదేవిధంగా గ్రామానికి అధిక



నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆయను కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి చంద్రారెడ్డి ,దేవాలయ చైర్మన్ పున్నారెడ్డి దిలీప్ రెడ్డి, అర్చకులు వింజమూరి రంగాచార్యులు, రాశిక శ్రీరాములు ,మారపాకుల యాదయ్య , కేశమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వీరభద్ర స్వామి ఉత్సవాలలో పాల్గొన్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని ఉమ్మడి ముదిగొండ కమలాపూర్ గ్రామపంచాయతీలో ఉన్న వీరభద్ర స్వామి జాతరలో దేవరకొండ "ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ-



శాంతులతో, అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# మహిళలు చదువుకుంటే ఏదైనా సాధిస్తారు

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 01(వార్త వేదిక సూర్య):** మహిళలు చదువుకుంటే ఏదైనా సాధిస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు చదువుకోవాలని, ఐకమత్యంగా ఉండాలని ఆమె అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఇంటి పనులు చేస్తూ టైలరింగ్ నేర్చుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. కుటుంబంలో మహిళలు బాగా చదువుకుంటే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ,వయసుతో చదువుకు సంబంధం లేదని ,పెద్ద పెద్ద కంపెనీలు నిర్వహించేవారు సైతం 50 సంవత్సరాల తర్వాత చదువుకొని కంపెనీలను ప్రారంభించి సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు చాలా మంది ఉన్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పైకి ఎదగాలని చెప్పారు.ఇది చదువుద్వారానే సాధ్యమవుతుందని అన్నారు.ఇందుకు పుస్తకాలను బాగా చదవాలని, తాను సైతం తెలంగాణ ఉద్యమంపై అవగాహన కోసం అనేక పుస్తకాలు చదివానని తెలిపారు. కాగా దుర్గాభాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలు కుట్టు మిషన్లు నేర్చుకునేందుకుగాను మిషన్లు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, 30 మందికి కుట్టు మిషన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, తదితరులుఉన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 1.(వార్త వేదిక సూర్య):** వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు లో ఏలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఆదేశించారు.

శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వేర్ హౌసింగ్ గోదాములో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నియమించిన అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓట్ల లెక్కింపు కు నియమించిన సిబ్బంది కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి చివరి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఫామ్-16 సరిపోల్చుకోవటం , బ్యాలెట్ బాక్స్ లను అభ్యర్థులు, వారి ఏజెంట్ల ఎదురుగా సీలు తీయడం, సంబంధిత ఫారాలలో సంతకం చేయడం వంటి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . ఓట్లు చెల్లని ఓట్లు విషయంలో సందేహాలు వచ్చినట్లయితే ఏ ఆర్ ఓ లేదా రిటర్నింగ్ ఆఫీసర్ టేబుల్ దగ్గర నివృత్తి చేసుకోవాలని, అలాగే మొదటి ప్రాధాన్యత ఓటు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ,వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్, ఏఆర్ఓ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రారంభమైనది మొదలు కౌంటింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయా సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై కులంకషంగా తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జులు, రో ఆఫీసర్లు, అసిస్టెంట్ రో ఆఫీసర్లు , డ్రం ఇన్చార్జులు, పీజియన్ హోల్ ఇన్చార్జిలు,రిపోర్టింగ్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

# పానగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నల్లగొండ టౌన్, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** పానగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరి విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓగా ఆదిత్య,ఎం ఈఓగా సంజన ప్రధానోపాధ్యాయులుగా పార్థు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వీరాంజనేయులు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో నాయకత్వ లక్షణాలు ఆత్మవిశ్వాసము పెరుగుతాయని మరియు విద్యార్థుల్లో మంచి క్రమశిక్షణ మరియు ఒక మంచి మనిషిగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమం తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ గురువుగా తయారు కావడానికి ఇలాంటి కార్యక్రమాలు



ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరాంజనేయులు మరియు ఉపాధ్యాయులు సహనాజ్, యాస్మిన్,కృష్ణప్రియ, ధనుంజమ్మ, నాగమణి, శిల్ప, శ్రీదేవి, అరుణ మరియు విద్యార్థుల తల్లి దండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం అమలుకు చర్యలు ప్రారంభించాలి

### సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను నిర్వహించాలి

### డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**నల్లగొండ టౌన్, మార్చి 1 (వార్తా వేదిక సూర్య):** దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికి దళితుల దరి చేరడం లేదని, డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు.డిహెచ్ పిఎస్ నల్లగొండ జిల్లా సమావేశం మగ్దుమ్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం మహత్తరమైనది. సమ న్యాయకల్పనలో మన ప్రభుత్వాల కృషిలో లోపం కనిపిస్తున్నది. తరతరాలగా అంచివేత, అంటరానితనం, వివేక్షత, దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయంకోసం, విద్యా, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని పోరాడుతున్న సంఘం అన్నారు. దేశవ్యాప్తంగాదళితులకు కనీస రక్షణ కరువవుతున్నది. మోదీ ప్రధాని అయ్యాక దళితులపై సుమారు రెండు లక్షల దాడులు జరిగినట్టు కేంద్ర సామాజిక న్యాయ శాఖలే ప్రకటించిందన్నారు.

ప్రతీ చిన్న విషయంలోను దళితులనే టార్గెట్ చేయడం బిజెపి పాలనలో పరిపాటిగా మారిందని .ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి 11ఏండ్ల పాలనలో దళితుల జీవితాలు అభద్రతలో దుర్భర దారిద్రంలోకి మారాయని చెప్పారు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో 20% ఉన్న దళితులకు కేవలం ఐదు శాతం మాత్రమే బడ్జెట్ కేటాయింపు చేశారని ఇది దళితుల పట్ల వివక్ష కాదా అని ప్రశ్నించారు.రాష్ట్రలో కాంగ్రేస్ పాలనలో కులదురహంకార హత్యలు పెరుగుతున్నాయని చెప్పారు అంబేద్కర్ అభయహస్తం అమలుకు చర్యలు ప్రారంభించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ..




సామజిక న్యాయం, ఆత్మగౌరం కోసం దళితులు చేస్తున్న పోరాటంలో డిహెచ్ పి ఎస్ భాగస్వాములు కావాలని సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తుందని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అట్టడుగు వర్గాలకు ద్రోహం చేసే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి నేటితరం సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సమావేశానికి మాజీ జెడ్పిటిసి గోస్కుకొండ లింగయ్య అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్గురి నరసింహ, డి హెచ్ పి ఎస్ నాయకులు ఊరిపక్క వెంకటయ్య, జిల్లా సత్యం,వల్లపట్ల వెంకన్న,జంగిలి కొండల్,బొల్గురి లింగయ్య,జిల్లా యాదగిరి, పల్లె భారీములు నడిపాటి అశోక్ వీరాస్వామి,పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నల్గొండ జిల్లా డి సి ఎం ఎస్ పర్సన్ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 1 (వార్త వేదిక సూర్య):** ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార, మార్కెటింగ్ సొసైటీ పర్సన్ ఇంచార్జిగా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ శనివారం పదవీ బాధ్యతలను చేపట్టారు.

డిసిఎంఎస్ ల పాలక వర్గ కాలపరిమితి గత నెల 25 న ముగిసినందున రాష్ట్ర సహకార మరియు రిజిస్ట్రేషన్ కోపరేటివ్ సొసైటీల కమిషనర్ ఉమ్మడి నల్గొండ జిల్లా డి సి ఎం ఎస్ పర్సన్ ఇంచార్జిగా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శనివారం ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ పర్సన్ ఇంచార్జిగా పదవి బాధ్యతలను చేపట్టారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ పర్సన్ ఇన్చార్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కు జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీరభద్ర స్వామి అనుగ్రహం పొందాలి

### ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ,మార్చి 1 (వార్త వేదిక సూర్య):** ప్రతి ఒక్కరు వీరభద్ర స్వామి అనుగ్రహం పొందాలిఅని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ మండలం పరిధిలోని కమలాపురం వీరభద్ర స్వామి జాతర సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో



మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుభాష్,బొడ్డు గోపాల్ గౌడ్, కశిరెడ్డి రవీందర్ రెడ్డి,మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రమావత్ రమేష్ నాయక్,రేపని ఇద్దయ్య, మునికుంట్ల మునిదర్ రెడ్డి, బాదేపల్లి పులిరాజ్, బోడ్డుపల్లి కృష్ణ, మకం చంద్రమౌళి,రమావత్ తులిసిరం, పొట్ట మధు,వద్య బాలు, మడం రాములు,బాబా, గుండాల వెంకట్, జానీ, లక్ష్మణ్, వడ్త్య గణేష్,అభి తదితరులు పాల్గొన్నారు

# నక్కల గండి నీటిలో మునిగి చనిపోయిన ఇద్దరు అన్నదమ్ములు

### మృతుల కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ మార్చి 1 (వార్త వేదిక సూర్య):** చందంపేట మండలం నక్కల గండి తండాకు చెందిన "కాట్రావత్ రూప్ల సరోజ దంపతులకు చెందిన ఇద్దరు అబ్బాయిలు (7సంవత్సరాలు, 5సంవత్సరాలు) "గల ఇద్దరు అబ్బాయిలు నక్కలగండి ప్రాజెక్టు వద్ద శుక్రవారం సాయంత్రం ఈత కొట్టడానికి వెళ్లి



ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోవడం జరిగింది.
విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వారి యొక్క ఇంటికి వెళ్లి "మృతుల తల్లిదండ్రులను పరామర్శించి, ధైర్యంతో ఉండాలని చెప్పి మీకు భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పడం జరిగింది" ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య నాయకుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..
అలాగే ఈ ఎండాకాలం సమయంలో బడి పిల్లలు, చిన్న పిల్లలు ఇంటి వద్దే ఉంటారు కాబట్టి తల్లిదండ్రులు వారి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన తల్లిదండ్రులను కోరారు

# కొండమల్లెపల్లి మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల దినోత్సవం

**దేవరకొండ మార్చి1(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని కొండమల్లేపల్లి మండలంలోని %వీ=్రూా% మండల అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. అమరవీరుల త్యాగ ఫలితం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడం జరుగుతుంది అన్నారు కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్ మాదిగ, మండల కోశాధికారి సాలయ మాదిగ, వస్కుల లక్ష్మణ్ మాదిగ, ధోనియాల గ్రామ శాఖ అధ్యక్షులు



అందుగుల శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాదన్న మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ‘అఖండ 2: తాండవం’- హిమాలయాల్లో రెక్కీ చేస్తున్న బోయపాటి

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ ‘అఖండ 2: తాండవం’ కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండవం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్ ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఈ సన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయి. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు.



# ‘కన్నప్ప’ సెకండ్ టీజర్

శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను ఆధారంగా చేసుకుని విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ‘కన్నప్ప’ సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

ఈ చిత్రంలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని ఒక్కో షాట్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అన్నీ కూడా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విష్ణు చేసిన యాక్షన్ సీక్వెన్స్, శివపార్వతులుగా అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కనిపించిన తీరు.. టీజర్ చివర్లో రుద్రుడిగా ప్రభాస్ ఎంట్రీ.. ఆ క్లోజప్ షాట్స్‌కు అభిమానులతో పాటుగా, సినీ లవర్స్ అంతా ఫిదా అయ్యేలా ఉంది. ఈ రెండో టీజర్‌తో కన్నప్ప మీద అంచనాలు మరింతగా పెరిగాయి.

# రామాయణాకు ఆస్కార్!



నితేష్ తివారీ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రామాయణం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. రామయణ పేరుతో రూపొందుతున్న ఈ సినిమా గురించి చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా ఎంగో గొప్పగా చెప్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా రామాయణం గొప్పతనం తెలియాలనే టార్గెట్ తోనే రామాయణ ను రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు. రామాయణకు ఆస్కార్ వస్తుందా అని నమిత్‌కు ఎదురైన ప్రశ్నకు ఆయన స్పందించారు. విజువల్స్ కీలకంగా ఉండనున్న ఈ సినిమా కచ్చితంగా ఆస్కార్ సాధించగలదనే నమ్మకం తనకుందని, ఇంకా చెప్పాలంటే ఒక సినిమా విజయమనేది మన మీదే ఆధారపడి ఉంటుందని ఆయన అంటున్నారు. సినిమాను మనం ఏ రేంజ్ లో ప్రమోట్ చేస్తామనే దానిపైనే సక్సెస్ డిపెండ్ అవుతుందని, సినిమాకు ప్రమోషన్స్ చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. గోవిందా భార్య! మొన్నామధ్య ఏ స్టార్ హీరో రామాయణం కథను తీస్తే ఆ సినిమా విమర్శల పాలైందని, దాన్ని దృష్టిలో పెట్టుకునే రామాయణ విషయంలో తామెన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఆయన వెల్లడించారు. రామాయణం లాంటి కథను తెరకెక్కించే అవకాశం అందరికీ రాదని, అందుకే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా దీన్ని జాగ్రత్తగా రూపొందిస్తున్నట్టు నమిత్ తెలిపారు. దేశం గర్వించేలా తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా అందరూ సెలబ్రేట్ చేసుకోవాలని, హాలీవుడ్ మూవీ ఓపెన్ హైమర్ కు ఎలాంటి గుర్తింపు దక్కిందో అలాంటి గుర్తింపే ఈ రామాయణకు కూడా రావాలని, ఈ సినిమాను నిర్మించే ఛాన్స్ దక్కడమే తన అదృష్టంగా భావిస్తున్నానని, ఈ మూవీతో హిస్టరీ క్రియేట్ చేయగలమని ధీమా వ్యక్తం చేశారు నిర్మాత నమిత్. ఇండియన్ సినిమాల్లో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రాముడుగా రణ్‌బీర్ కపూర్ కనిపించనుండగా, సీతగా సాయి పల్లవి నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో యశ్ రావణాసురుడి పాత్రలో, సన్నీ డియోల్ హనుమంతుడిగా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ నటించనున్నట్టు సమాచారం.

# ‘మే’లో మూడు భారీ సినిమాలు

2025లో అప్పుడే రెండు నెలలు కంప్లీట్ అయిపోయాయి. అయితే ఇప్పటి వరకు అనేక సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. కొన్ని హిట్స్ గా మారాయి. మరికొన్ని అంచనాలకు మించి రాణించాయి. ఇంకొన్ని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టాయి. అయితే ఎప్పటిలానే పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అయితే మార్చిలో వివిధ సినిమాలు ప్రేక్షకుల




ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. కిరణ్ అబ్బవరం దిల్ రూబా సహా అనేక చిత్రాలు రిలీజ్ కానున్నాయి. బాక్సాఫీస్ వద్ద తమ లక్ ను టెస్ట్ చేసుకోనున్నాయి. అదే సమయంలో ఇప్పుడు మే నెలలో విడుదల కాబోయే సినిమాల కోసం జోరుగా చర్చ సాగుతోంది. నేచురల్ స్టార్ నాని.. హిట్ 3 మూవీతో మే నెలను స్టార్ట్ చేయనున్నారు. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో నాని అర్జున్ సర్కార్ గా పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. రీసెంట్ గా వచ్చిన టీజర్ కు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. భారీ బజ్ క్రియేట్ చేసింది. హిట్ ఫ్రాంచైజీలో మూడో సినిమాగా వస్తుండడం, ఇప్పటికే స్ట్రాంగ్ ఫ్యాన్ బేస్ ఉండటంతో.. హిట్ 3 విజయం సాధిస్తుందని అంటున్నారు. హిట్ 3 రిలీజ్ కాబోయే మే1న కోలీవుడ్ స్టార్ హీరో సూర్య రెట్రోతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాపై మంచి హోప్స్ పెట్టుకున్నారు.

గోవిందా భార్య! రీసెంట్ గా కంగువా ఫ్లాప్ అవ్వడంతో సూర్య.. ఈ మూవీతో హిట్ కొడతారని అంతా అంచనా వేస్తున్నారు. వింటేజ్ యాక్షన్ నేపథ్య చిత్రంగా మూవీ ఉండనుందని టాక్. మే నెలాఖరులో 30వ తేదీన విజయ్ దేవరకొండ కింగ్ డమ్ విడుదల కానుంది. సినిమాలో విజయ్.. కొత్త అవతార్ లో కనిపించనున్నట్టు ఇప్పటికే క్లారిటీ వచ్చింది. టీజర్ లో విజయ్ పోలీస్ గెటప్ లో ఓ రేంజ్ లో కనిపించడం, బ్యాక్ డ్రాప్ సీరియస్ అండ్ ఇంట్రెస్టింగ్ గా ఉండడంతో ఆడియన్స్ లో సినిమాపై ఆసక్తి పెరిగింది. విజయ్ నుంచి స్పెషల్ కంటెంట్ వస్తుందని అంతా అంచనా వేస్తున్నారు. ఏదేమైనా మేలో మూడు భారీ హైప్ ఉన్న సినిమాలు రిలీజ్ కానున్నాయి.

# మార్చి 21న థ్రిల్లర్ షణ్ముఖ



తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంది. తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతున్న డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ ‘షణ్ముఖ’. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు షణ్ముగం సాప్పని మాట్లాడుతూ “ ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది కనిపిస్తాడు. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అందరూ ఫ్యామిలీతో చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది.



# “దిల్ రూబా” లిరికల్ సాంగ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా “దిల్ రూబా”. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. “దిల్ రూబా” చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. “దిల్ రూబా” సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. “దిల్ రూబా” నుంచి మోస్ట్ అవేటెడ్ సాంగ్ ‘కన్నా నీ..’ రిలీజ్ చేశారు. ‘కన్నా నీ..’ పాటను టాలెంటెడ్ మ్యుజీషియన్ సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్ తో కంపోజ్ చేశారు. భాస్కరభట్ల హార్ట్ టచింగ్ లిరిక్స్ అందించగా..సత్యప్రకాష్, మాళవిక సుందర్ మళ్లీ మళ్లీ వినేలా పాడారు. ‘కన్నా నీ..’ పాట ఎలా ఉందో చూస్తే – ‘ కన్నా నీ ప్రేమ సంద్రమే, నేను నీ తీరమే, కన్నా నువ్వు నా ప్రాణమే, నేను నీ దేహమే, అలలుగా తాకగానే, కరిగిపోనా నీలో, ప్రళయమై తాండవిస్తే, అలజడే నాలో ..’ అంటూ గుండె లయనే అక్షరాలుగా మార్చిన లవ్ వైబ్రేషన్ తో సాగుతుందీ పాట.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**